వెంటో వివిధ కంటి వెలుగు పరీక్షల నిర్వహణ
పై మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా అంతటా
వైద్యశాఖ ర్యాలీని నిర్వహించింది. ఈ నెల

తలపల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో
ఏర్పాటు చేసిన ర్యాలీలో జిల్లా వైద్యాధి
కారి పుట్ల శ్రీనివాస్ పాల్గొన్నారు.

చేపట్టారు...
కార్యక్రమంలో
ప్రతినిధుల...

# ఐటీఐని అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు

చార్మినార్, జనవరి 17 : ఐటీఐని మరింత అభివృద్ధి చేయడానికి ప్రణాళికలు రూపొందించి అమలు చేయడానికి కృషి చేస్తున్నామని డైరెక్టర్ జనరల్ ఆఫ్ ట్రైనింగ్ అధికారి (ఐఏఎస్) టి.త్రిగుణజిత్ శెట్టి తెలిపారు. మంగళవారం జూ పార్క్ సమీపంలోని సర్వారెడ్డి కాలనీలో ఉన్న ప్రభుత్వ ఐటీఐని రాష్ట్ర డైరెక్టర్ ఆఫ్ స్కిల్ డెవలప్‌మెంట్ అధికారి శ్రీనివాసరావుతో కలిసి సందర్శించారు. ఐటీఐ కాలేజీ ప్రిన్సిపాల్ ఎస్.రేణుక పుష్పగుచ్ఛం అందజేసి ఆమెకు స్వాగతం పలికారు. అనంతరం త్రిగుణజిత్ శెట్టి టీడీఎల్ అధిక సహకారంతో అందుబాటులోకి తీసుకువచ్చిన ట్రైనింగ్ కేంద్రాలతోపాటు అత్యాధునిక పరిజ్ఞానంతో బోధన కొనసాగిస్తున్న అధ్యాపకుల బృందాన్ని అభినందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... దేశంలోని వివిధ పరిశ్రమల్లో టెక్నీషియన్ల కొరత ఉన్నదని, వాటిని భర్తీ చేయడానికి ఐటీఐలు సహకరిస్తున్నాయన్నారు. ఈ సందర్భంగా ఐటీఐ విద్యార్థులు తయారు చేసిన నేమ్ ప్లేటును ప్రిన్సిపాల్ రేణుకతో కలిసి అధ్యాపకులు ఆమెకు అందజేశారు. ఈ కార్యక్రమంలో టీడీఎల్ అధికారులతో పాటు రాష్ట్ర డిప్యూటీ డైరెక్టర్ భారతి, జాయింట్ డైరెక్టర్ ఆఫ్ ఎంప్లాయీస్ అండ్ ట్రైనింగ్ నగేశ్, డిప్యూటీ డైరెక్టర్ ఎస్ రాజా, ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ట్రైనింగ్ చంద్రయ్య, అప్రెంటిస్ అడ్వైజర్ శ్యాం సుందర్, రాకేశ్ పాల్గొన్నారు.

## ఇన్వెస్కో హ్యాకథాన్ పోటీల్లో.. సీబీఐటీకి ప్రథమ స్థానం



మణికొండ, జనవరి 17 : ఇన్వెస్కో హ్యాకథాన్‌లో చైతన్య భారతి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థులు సత్తా చాటారు. ఐటీయు నిర్వహించిన ఇన్వెస్కో హెల్త్, హైర్-2023లో ఇన్వెస్కో సంస్థ బ్లూప్రింట్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డిజైన్‌ను అందించడానికి సవాలును స్వీకరించిన సీబీఐటీలో కెమికల్ ఇంజినీరింగ్ నాల్గో సంవత్సరం చదువుతున్న యోగేశ్‌రాజ్, సాయివంశీ, సాత్విక్‌లు ఈ హ్యాకథాన్‌లో ప్రథమ స్థానంలో నిలిచారు. అలాగే రూ.50వేల పురస్కారాన్ని అందుకున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ పి.రవీందర్‌రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్లేస్‌మెంట్ అధికారి ఎన్.ఎల్.ఎన్ రెడ్డి, ప్రొఫెసర్లు ముకుంద నాథ్, మేకల మల్లయ్య, రవీందర్‌రెడ్డి, రాధిక, శ్రీనివాస లక్ష్మి, సాల్మాన్ రాజ్, ప్రతిమ, జీఎస్ఆర్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## యానిమేటింగ్ మాలిక్యులార్ మెషీన్ పై సదస్సు

సిటీబ్యూరో, జనవరి 17(నమస్తే తెలంగాణ) : మాలిక్యులార్ సైన్స్‌లో యానిమేషన్ టెక్నాలజీ గత పదేండ్లలో ఎక్కువగా వినియోగంలోకి వస్తుందని, దీంతో ఈ రంగంలో టెక్నాలజీకి ప్రాధాన్యత పెరిగిందని సీసీఎంబీ వర్గాలు వెల్లడించాయి. యానిమేషన్ మాలిక్యులార్ మెషీన్ అంశంపై సీసీఎంబీలో తొలిసారిగా సదస్సు నిర్వహించనున్నారు. నేడు జరిగే ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అమెరికాకు చెందిన యూనివర్సిటీ ఆఫ్ ఉటాహ్ ప్రసంగించనున్నది.ఈ క్రమంలో పరమాణువులు, జెనెటిక్స్‌పై జరిగే అధ్యయనంలో మాలిక్యులార్ యానిమేషన్‌తో సులభంగా అన్ని వర్గీకరణ, విస్తరణను శాస్త్రీయంగా వివరించడానికి వీలుపడుతుందని సీసీఎంబీ వర్గాలు పేర్కొన్నాయి.

# పాతబస్తీ ఐటిఐని సందర్శించిన డిజిటి తలోజిత్ శెట్టి



పాతబస్తీ ఐటిఐను డైరెక్టర్ జనరల్ ఆఫ్ ట్రైనింగ్ మినిస్టర్ ఆఫ్ స్కిల్ డెవలప్‌మెంట్‌ను సందర్శించిన తలోజిత్ శెట్టి

చార్మినార్, జనవరి 17 ప్రభాతవార్త : హైదరాబాద్ పాతబస్తీ రంనాసిపురలో ఉన్న ఓల్డ్ సిటీ ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణ సంస్థ (ఐటిఐ)ను మంగళవారం డైరెక్టర్ జనరల్ ఆఫ్ ట్రైనింగ్ మినిస్టర్ ఆఫ్ స్కిల్ డెవలప్‌మెంట్ తలోజిత్ శెట్టి ఎపి,తెలంగాణ స్కిల్ డెవలప్ మెంట్ రీజినల్ డైరెక్టర్ శ్రీనివాసరావుతో కలిసి సందర్శించారు.పాతబస్తీ ప్రభుత్వ ఐటిఐలో ఉన్న అన్ని ట్రేడ్స్ లను పరిశీలించిన అనంతరం ఆమె విద్యార్థులను కలిసి వారు నేర్చుకున్న శిక్షణ గురించి స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా డిజిటి తలోజిత్ శెట్టి మాట్లాడుతూ బిడిఎల్ తరుపున సిఎస్ఆర్ నిధులతో ఐటిఐ అభివృద్ధికి అన్ని విధాల సహాయం పడుతున్నందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నానని తెలిపారు.భవిష్యత్తులో కూడ మరిన్ని సిఎస్ఆర్ నిధులు ఇచ్చి పాతబస్తీ ఐటిఐ అభివృద్ధికి బిడిఎల్ సహకరిం వాలని ఆమె కోరారు.బిడిఎల్ అసిస్టెంట్ మేనేజర్,ఐటిఐ ఐఎంసి కమిటీ చైర్మన్ చిన్న మాట్లాడుతూ డిజిటి కోరిన విధంగా బిడిఎల్ యాజమాన్యంతో మాట్లాడి ఐటిఐకు సిఎస్ఆర్ నిధులు మంజూరు చేయటానికి కృషి చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంప్లాయిమెంట్ అండ్ ట్రైనింగ్‌డిపార్టుమెంట్ ఎస్వీకె నగేష్,జెడి ఎస్.రాజా,డిడి నర్సయ్య,ఆర్‌డిడి చంద్రశేఖర్,ఐటిఐ ప్రిన్సిపాల్ ఎస్. రేణుక, పలువురు పాల్గొన్నారు.